# Prime Minister's meeting with President of European Council and President of European Commission

October 29, 2021

## యూరోపియన్ కౌన్సిల్ మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షులతో ప్రధాన మంత్రి సమావేశం

అక్టోబర్ 29, 2021

రోమ్‌లో జరిగిన 16వ జీ20 సదస్సు సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అలాగే యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ చార్లెస్ మైఖేల్; మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు గౌరవనీయ Ms. ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు.

2021 మే నెలలో యూరోపియన్ యూనియన్ (ఈయూ)+27 రూపంలో అలాగే 2020 జులైలో 15వ భారత్ ఈయూ సదస్సు రూపంలో భారత్-ఈయూ నేతల మధ్య చోటుచేసుకున్న సమావేశాల ద్వారా తమ మధ్య జరిగిన ఫలవంతమైన వర్చువల్ సమావేశాలను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు ఈయూకు చెందిన అధ్యక్షులు గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశం సందర్భంగా, రాజకీయ మరియు భద్రతా సంబంధాలు, వాణిజ్య మరియు పెట్టుబడులు అలాగే ఆర్థిక సహకారంతో పాటు గతంలో జరిగిన భారత్-ఈయూ సదస్సులో అంగీకరించిన రోడ్‌మ్యాప్-2025కు సంబంధించి భారత్-ఈయూ మధ్య సహకారాన్ని భారత్ మరియు ఈయూ నేతలు సమీక్షించారు. వాతావరణ మార్పు, కోవిడ్-19 మహమ్మారి అలాగే ఇరు పక్షాలకు ఆసక్తి కలిగిన సమకాలీన ప్రపంచ మరియు ప్రాంతీయ పరిణామాల గురించి కూడా వారు చర్చించారు.

వ్యాక్సినేషన్ విషయంలో అద్భుతమైన పురోగతిని సాధించినందుకు కూడా భారత్‌ను ఈయూ నాయకులు అభినందించారు.

**రోమ్**

**అక్టోబర్ 29, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.